# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన</u>.** **తేదీ.<u>18.09.2025.</u>**

## <u>చీటింగ్ కేసులో నిందితునికి ఒక సంవత్సరం కఠినకారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం</u>

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పటమట పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం :812/2016,u/s,408,420 ఐపీసీ కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామానికి చెందిన మల్లెపూడి గోపి (34సం.) పై నేరం ఋజువైనందున ది:**<u>18.09.2025</u>**వ తేదీన నాల్గవ అడిషనల్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు యు. రామమోహన్ గారు నిందితునికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ 5,000/- రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పటమట పోలీసు స్టేషన్ పరిధిలో సుస్వదీప్ అగ్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు పైన తెలిపిన నిందితుడైన మల్లెపూడి గోపి అనే వ్యక్తి కొంతకాలంగా పనిచేస్తునట్లు ఈ క్రమంలో ఇతనిని ప్రమోషన్ పై సేల్స్ టీమ్ లీడర్ గా పనిచేసేవాడు ఈ క్రమంలో కంపెనీ ప్రోడక్ట్స్ లను షాప్ లలో వారికి ఇచ్చి వారి వద్ద నుండి నగదు తీసుకు వచ్చి కంపెనీకి కట్టేవాడు. ఈ క్రమంలో షాప్ లకు చెందిన యాజమానుల కు క్రెడిట్ పెండింగ్ ఉందని అడిగిన సమయంలో వారు గోపీకి కట్టినట్టు, గోపి కట్టలేదు ఈ విధంగా 2016 జూలై నెల నుండి షాపుల వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని కంపెనీకి కట్టకుండా తన జల్సాలకు వాడుకునేవాడు. దీనిపై గోపిని వివరణ అడుగగా కంపెనీ పై తనని ఎస్.సి.ఎస్.టి. కులం పెరుతూ వేదిస్తున్నారు అంటూ ఫిర్యాదు చేసి మీ అంతు చూస్తానని బెదిరించినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై పటమట పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తు అనంతరం నిందితుడైన కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామానికి చెందిన మల్లెపూడి గోపి (25సం.) అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పెట్టడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామానికి చెందిన మల్లెపూడి గోపి ( 34 సం.) పై నేరం ఋజువైనందున ది:**<u>18.09.2025</u>**వ తేదీన నాల్గవ అడిషనల్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు యు. రామమోహన్ గారు నిందితునికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ 5,000/- రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి టి. పద్మ సమీర గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, పటమట ఇన్స్పెక్టర్ శ్రీ పవన్ కిశోర్ గార్ల పర్యవేక్షణలో 11 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.